**కామెడీ కథ**

# చిట్కా

**"యాడికి వౌ య్యొస్తున్నవ్?" అర ంటసేపు మిత్రుడు రావు కోసం వాళ్లింట్లోనే పడిగాపుల కాసి, చివరికి ఓపిక ఆవిరైపోయే క్షణంలో ప్రత్యక్షమైన సదరు సౌజన్యరాష వడిగాడు లింగం- ఆ లియాస్ రామలింగం. ఎగాదిగా చూశాడు రావు.**

''అరె! యాడికి వౌయ్యొస్తున్నవం గట్ల జూస్తవు? పొయ్యేటప్పుడు అడిగితె త వడత రుగాని, వచ్చినంక అడుగరాదా?'' రింత చురుగ్గా లింగం.

''డాక్టరు వద్దకి'' తప్పదన్నట్టు క్లుప్తం చెప్పి కూలబడ్డాడు ఎదురుగా.

''ఏ డాక్టరు? గుడ్డోడా? చెవిటోడా?'' రియ స్గా లింగం.

ఈ సంభాషణ లోపలి గదిలోంచి ి టున్న రావు భార్య సుభద్రకు నవ్వాగలేదు.

పిచ్చివాడ్ని చూసినట్టు చూశాడు రావు. ''అంటే, నేను గుడ్డోడి దగ్గర, చెవిటో దగ్గర వైద్యం చేయించుకునే అనాకారి వెధవల కనిపిస్తున్నానా?''

''నీవేగాదు. ఈ దునియాల ఎవ్వడై వీళ్లిద్దరి దగ్గరికే పోతున్నరిప్పుడు'' సోఫాలో ాక్స వుతూ బోధిసత్వుని లెవెల్లో పోజిచ్చాడు.

''అర్థమయ్యేట్టు జెప్పరా?'' చికాకు ణచుకునే వ్యర్థప్రయత్నం- రావు.

''అరె, గిండ్ల అర్థం గానిదేముంది బై ఆలోపతి డాక్టర్లు కండ్లారా రిపోర్టులు జూసిగా మంది య్యరు. అంటే వీళ్లకు మనం జెప్పేది స జ్గాదన్నమాట. అంటే చెవిటోళ్లేగద! ఇక హో యో డాక్టర్లున్నరు. గిప్పుడు వీళ్లే ఎక్కువ మస్ అనుకో. వీళ్లకు చెవులే ముఖ్యం చె లె... చెప్పాలె... చెప్పాలె. గంటసేపు ఇచ్చులు- చ్చుకాయలడిగి, పుస్తకాలు జూసి-వైద్యం స్తరు. వీళ్లకు రిపోర్టుల్తో పని లేదుగదా!'' తాను గ్రహించిన జీవిత సత్యం చెప్పాడు లింగం.

''ఔరా!'' అనుకున్నారు- బయట రావు, లోపల సుభద్రా ఒకేసారి.

''ఆ! ఏ డాక్టరు దగ్గరికెళ్లినా ఏ ుంద న్నయ్యా'' గుమ్మందాకా వచ్చి తన ఆ భవ సారం వినిపించసాగింది సుభద్ర. '' ళ్లేదో మందులు రిసిస్తారు. ఎక్సర్సైజులు చె మంటారు. వాకింగ్ చెయ్యమంటారు. ఈయ పరిస్థితేమో తింటే ఆయాసం- తినకపోతే సం! అయినా నలభై దాటాం. వచ్చిన పొట్టను దను కుంటే పోతుందా? మరీ కష్టమైనప్పుడు..''

''నువ్వు నోరు మూస్తావా!'' కసురుక న్నడు రావు.

'అబ్బో! మొగోడే! పెండ్లాన్ని కసిరిచ్చు ంటున్నడు!' అను న్నాడు లింగం.

''నీకేం! ను ్య ఇంట్లో నాలుగ్గోడల దూరం కొలిస్తే చాలు! ను నలుగురిలో తిరిగేవాణ్ని. ఎలా వుంటుంది?! దేళ్ల క్రితం హీరోలకు హీరోలా వున్నానేవాళ్ల ంతా!...'' రావు మాట పూర్తి కాలేదు.

''మరి గి ు?'' కుతూహలం ఆపుకోలేక పోయాడు లిం ం.

''ఐరన్లెగ్గ అన్నలా వున్నావంటున్నారు మొహమ్మీదే మహానుభావుడికి లెగ్గులన్నా వున్నాయి. ప పరిస్థితి... కట్టెపుల్లల మీద కుంభం పెట్టిన ి-'' రావుకి తనమీద తనకే ఎంత అసహ్యంగా వ ో తేలిపోయింది.

''మరదే నే చెప్పేది. ఇరవయ్యేళ్లకూ నలభయ్యేళ్లకూ ఒ లా వుండటమెలా కుదురుతుంది?'' వ్య సుభద్ర విసురు.

ఆ ఎడతెగని సుస్యను వింటూ, సుభద్ర చేతి పకోడీలు తిని, కీ తాగి అన్యమనస్కంగానే అక్కడినుండి బయ పడ్డాడు లింగం.

సౌజన్యారావు రామలింగం మంచిమిత్రులు. భిన్న ధృవాల ంటి గోదావరి, నిజామాబాద్ జిల్లాలకు చెం వీళ్లిద్దరినీ ఉద్యోగ ప్రయత్నం హైదరాబాద్ ి ిగా ఒక్కటి చేసింది. అందర్నీ ఆకట్టుకునే ఓ గం మాటకారితనం రావుకీ, రావు మృదు భావం లింగానికీ నచ్చింది. ఇద్దరూ కుటు ు మిత్రులయ్యారు. నగర జీవనంలో రక్తసం ంధాల కన్నా మైత్రీబంధాలే దృఢంగా వుం ం- జగమెరిగిన సత్యమే. పెళ్లిళ్లయ్యాక ట్రా ఫర్ వీళ్లిద్దరినీ కొంచెం దూరం చేసినా మైత్రీ ధం సడలలేదు. అవకాశాన్ని బట్టే... ఒక్కో ి అవకాశం కల్పించుకొనీ ఒకరినొకరు కలుసు వడం మానలేదు.

ఈమధ్య ావుకి పొట్ట పెరుగుతుందన్న విచారం పట్టుక ది. నిత్యం నున్నటి షేవింగ్తో అందంగా కనిపి వే రావుని ఆఫీసులో, చుట్టుపక్కల వాళ్లంతా ఆరాధనగా (కొందరు అసూయగా కూడా) చూస్తారు. బంగారానికి తావిలా అతని మృదుస్వభావం.

గత కొంతకాలంగా పొట్ట పెరగడం ఓ మానసిక జబ్బులా మారింది. ఇప్పుడది వామనుని త్రివిక్రమ రూపమై మరో ఆలోచనకు తావులేని స్థితిలోకి అతన్ని నెట్టేసింది.


కొత్తలో ఓ జిమ్లో చేరాడు. ఒకటి రెండురోజులు మాస్టర్ గైడ్ ప్రోత్సాహం ఉత్సాహాన్నిచ్చింది. కాని, రాన్రానూ అది తనవల్లయ్యే పనిలా అనిపించలేదు. ముఖ్యంగా పొద్దున్నే లేవడం రావుకి దాదాపు అసాధ్యమైంది. రాత్రంగా ఏవో ఆలోచనలతో నిద్రపట్టక తెల్లవారుఝామునే కమ్మని నిద్ర ముంచుకొచ్చేది. మరుసటిరోజు ఉదయాన్నే తాను స్వయంగా సెట్ చేసుకున్న అలారం పీసు మోత యముడి కంచు ఘంటికల్ని తలపించేది. వెంటనే దాని గొంతు నొక్కేయడం, మరింత బిగదీసుకొని పడుకోవడం... అలా ఉదయాలు ఉఫ్ అయిపోయాయి. కట్టిన ఫీజు గిట్టుబాటు కోసమైనా సాయంత్రం వెళ్దామంటే ఆఫీసులో తీరేదిగాదు. ఒకవేళ తీరినా ఓపిక వుండేది కాదు. రెండూ కుదిరాయనుకున్ననాడు మరో ప్రోగ్రాం సిద్ధంగా వుండేది- 'రాజుగారి కుక్క' సామెతలాగా (కుక్క కనిపిస్తే రాయి దొరకదు, రాయి దొరికితే కుక్క కనిపించదు, రెండూ కుదిరితే- రాజుగారి కుక్క). అంతే. ఆ ప్రయాస అలా నీరుగారిపోయింది.

ఆపద్బంధు పథకంలా అప్పుడే ఎస్.ఎస్.వై. దర్శనమిచ్చింది. 'ఏ మందులూ- మాకులూ లేకుండా, కఠినమైన ఎక్సర్సైజుల జోలికి పోకుండానే వొంటి బరువు తగ్గించుకొని, నవనవలాడే ఆరోగ్యంతో వర్ధిల్లే మార్గం చూపిస్తా'నని.

ఆమాట అక్షర సత్యమనిపించింది రావుకి. ఇక్కడ కూడా 'పొద్దున్నే లేవడ'మనే బాలారిష్టమన్నా, క్లాసుల ప్రభావమో, ఆహారంలోని గొప్పదనమో, మరి ఈ రెండూగాక అందులో పాల్గొనే రకరకాల వ్యక్తుల పరిచయమోగాని రాత్రి తెల్లగ్గా నిద్రపట్టేది. ఉదయం కొంచెం ఇబ్బందిపడ్డా, తెల్లగ్గానే నిద్రలేచేవాడు. వాళ్లు చెప్పినట్టే వారం రోజుల్లో మూడు కిలోల బరువు తగ్గాడు. కాని, అత్తిపత్తిలా ముడుచుకున్నంత తేలిగ్గా మళ్లీ విచ్చుకోవడం జరిగిపోయింది. శిక్షణ తర్వాత వారం తిరక్కుండానే వాళ్లు చెప్పిన నియమాలూ, చేయమన్న యోగా తుంగలో తొక్కేశాడు. జిహ్వా చాపల్యం, సుఖనిద్ర భయాలకు తట్టుకోలేక అవి అందనంత దూరం పారిపోయాయి.

అంతలో ఓ బెల్టులమ్ముకునేవాడు సరాసరి వీళ్ల ఆఫీసుకే వచ్చాడు- పిలిచినట్టు. ఏ ఎక్సర్సైజులూ లేకుండా అనవసరమైన ఫ్యాట్ని తగ్గించే అరచేతి వెడల్పు బెల్టు చూయించాడు. ఎక్క-

డైనా, ఎప్పుడైనా, ఎలాగైనా దాన్ని ాడవచ్చని ఓ 'డెమో' ఇచ్చాడు. స్వయంగా ావుకే పెట్టి చూయించాడు. ఏషియన్ పెయి ట్స్- యాడ్ లోలాగా 'అద్భుతం' అనుకు ్నడు రావు. 'నాలాంటివాళ్ల కోసమే ఇది అవ రించినట్టుంది. ఎంతకైనా సరే, దీన్ని కొనుక్కోవా ల్సిందే' అని తీర్మానిం చు కున్నాడు.



వాడు రేటు- 'రెండువేలు' అ గానే మిగతా వాళ్లంతా పెదవి విరిచారు. రావు ఏదో అనబో తుండగా-

''మా అక్క వాళ్ల ఆఫీసులో ఎ యిదొందలకే ఇస్తానన్నాడట!'' అంటూ ాకాలడ్డింది మౌనిక.

అంతే! ఆ అమ్ముకునేవాడు మరోమాట మాట్లాడలేక బిక్కమొగమేసి బా ు సర్దుకోసా గాడు. రావు గుండెలు దడదడ ాడాయి. 'ఓ వెయ్యికయినా అడగకుండా ఇలా ేసేసిందేమిటి ఈ మౌనిక?' అంటూ గొంతుద ా కోపమొచ్చే సింది ఆవిడ మీద. అయినాసరే ఎంతకయినా కొందామని ఏదో అనబోతూంటే ద్దంటూ కళ్ల తోనే హెచ్చరిక చేశాడు కామేశం. వచ్చినవాడు మెట్లుదిగి వెళ్లిపోతూంటే వరమీ ువచ్చిన దేవ తను వద్దనే పాతాళ భైరవి సినిమ లోని రేలంగి గుర్తుకొచ్చాడు రావుకి. వెంటనే జరిగిన పొర బాట్లు గ్రహించి వాడివెంట పడ్డా ు. ఎట్టకేలకు వాడ్ని పట్టుకొని రెండువందల ూభై రూపా యల తగ్గింపు ధరతో దాన్ని సాధ ంచాడు. కాని, వాడు చెప్పిన పని మాత్రం ాధించలేకపో యాడు. పనిలో పనిగా ఆఫీసుల కొంత చులక నైపోయాడు కూడా.

జూదంలో ఓడిపోతున్న ధర్మర ాకి పట్టుదల పెరిగిన ట్టుగా ావుకి బరువు తగ్గించుకునే విషయంలో బాధ, పట్టూ అనులోమానుపాతంగా పెరి గాయి. ాని, షరా మామూలుగా ఫలితాలు వస్తుండ ంతో అతని చిరాకూ-పరాకూ దిన దిన ప్ర ్ధమానం కాసాగాయి.

ఆరో ం బాగా లేదని తెలిసీ అతడ్ని పలకరిం చేందుక చ్చిన లింగం, రావు స్థితి చూసి చాలా బాధపడ డు. అతని సమస్య తీర్చడం మిత్రునిగా తన వి ్యుక్తధర్మమని భావించాడు. ఓ నాలుగు రోజుల అదే పనిగా ఆలోచించిన మీదట ఓ బ్రహ్మా ఁమైన ఆలోచన వచ్చింది లింగానికి. ఆలస్యం చేయకుండా ఆచరణలో పెట్టేశాడు వెంటనే. కొంత వ్యయప్రయాసలకోర్చినా అను కున్నది అనుకున్నట్టు జరగడం లింగానికెంతో సంతృప్తి ిచ్చింది.

ఇది జ ిగి సరిగ్గా ముప్ఫై ఎనిమిది రోజులైంది. ఈ వ ఫ్ఫై ఎనిమిది రోజుల్లోనూ లింగం రావును ిలుసుకోలేకపోయాడు. కారణం- రాజ కీయాల . లింగం బావమరిది ఎంపీటీసీ సీటుకి పోటీ యడం అందుకు లింగం వాక్చాతు ర్యాన్నీ, పరిచయాల్నీ వాడుకోవడం మూలాన

దోరవేటి

అసలు సొంత విషయాలే ఆలోచించలేనంత బిజీ అయి పోయాడు పాపం! నాలుగు రోజులుగా ఇంటి గడప తొక్కని లింగం ఆరోజు సడెన్‌గా ఇల్లు చేరు కోగానే గొల్లుగొల్లుమని ఏడ్చింది. ఏం జరిగిందో ఊహించుకోలేక కంగారుపడిపోయాడు.

ఏడుపైపోయింతర్వాత 'చావు కబురు చల్లగా' చెప్పినట్టు మెల్లగా చెప్పిందా ఇల్లాలు- ''రావన్న య్యగారి పరిస్థితి అయోమయంగా వున్నదట. మూడ్రోజుల నుండీ మీకోసం ఫోన్లు చేస్తూనే వుంది వదిన...''

సడెన్‌గా తేదీ చూశాడు లింగం. ఇరవై అయిదు.

''వామ్మో!'' అంటూ గావుకేక పెట్టాడు. మరుక్షణం ''సిరికింజెప్పడు...'' అన్న చందాన పరుగు లంకించుకున్నాడు.

★ ★ ★

గుమ్మంలో అశోక వనంలోని శోకదేవతలా జుట్టు చెరిగి, బొట్టు కరిగి దర్శనమిచ్చింది సుభద్ర. పిల్లలిద్దరూ బిక్కుబిక్కుమంటూ సోఫాకి చెరోమూల కూర్చుని వున్నారు.

గుండె చిక్కబట్టుకుంటూ అడిగాడు లింగం... ''రావెక్కడున్నాడమ్మా?''

''బెడ్‌రూంలో...'' ఆమె ఏడవడం లేదు.

కాని, అంతకుమించిన బాధేదో ఆమె గ తును నొక్కేస్తూంది.

పరుగులాంటి నడకతో వెళ్లి బెడ్‌రూ డోర్ తెరిచి, లోపల దృశ్యం చూసి ణువ య్యాడు... అజామీళునిలాగా చావుబ ంకుల మధ్య కొట్టుకుంటూ ''నారాయణా! నారాయణా!'' అంటూ భగవన్నామ స్మరణ స్తున్నాడేమో అనుకుంటే...

రావు హాయిగా బెడ్‌రూంని డైనింగ్ ల్‌లా మార్చేసుకున్నాడు. మంచం మీద త్రిష్ట ఉన ఆ ఆకారం రావుదేనని పోల్చుకోవడం కష్ట ంది. బకాసురుని తమ్ముడిలా అనిపించే రావు ఇ ుడు కుంభకర్ణుని బాబాయిలా కనిపిస్తున్నాడు.

ఆ గది అంతా తినిపారేసిన ఖాళీ క స్తతో, ప్యాకింగ్ పేపర్లతో, ఖాళీ మందుబాట్ స్తతో, సోడా బాటిళ్లతో నిండిపోయి వుంది. క్కనే మరో ఫుల్ బాటిల్ సగం సీసాదాకా వుంది ఎదురుగా పెద్ద స్టీల్ బేసిన్‌లో చికెన్ పీసెస్... ప్పు మంటోంది వాసన.

నెమ్మదిగా గదిలోకడుగుపెట్టాడు.

''అరె! ఏందివయా ఇది?'' మెత్తని ంద లింపు లింగం.

చివ్వున తలెత్తి చూశాడు రావు. కళ్లు ర్రగా నెత్తురు పేరుకుపోయినట్టున్నాయి.

ఏదో తెలీని భయం లింగాన్ని వణికించిం .

''ఒరేయ్ లింగం...'' ఒక్క ఉదుటున లేచి, లింగాన్ని వాటేసుకుని చిన్నపిల్లాడిలా ఏ ుడు రావు.

లింగం తేరుకొని రావును సముదాయిం డు. 'రావు చావలేదు. అంతే చాలు. కాని, బాగా మారతాడనుకున్న మనిషి రివర్స్ గేర్‌లోలా ళలా లావెక్కిపోయాడెందుకో!' అనుకుంటూ పరిపరి విధాల ఆలోచించసాగాడు.

బాధంతా కన్నీళ్ల రూపంలో కడిగేసుకు ్నిక రిలాక్స్‌గా కూర్చున్నాడు రావు.

''ఎందుకిట్ల తయారైనవ్?'' ఏమీ తెలియ ట్టే ప్రశ్నించాడు లింగం.

రావు వెంటనే సమాధానం చెప్ప లేదు.

ఇంతలో లింగం సెల్ తీసి ఏదో నెంబర్ నొక్కి జావేద్‌ని రమ్మని పిలిచాడు.

''ఏం చేయనురా... మనసులోని బాధ ఎవరికీ చెప్పుకోలేక, దాచుకోలేక నాల్లో నేను నలిగిపోయాను. నీకోసం ప్రయత్నిస్తే నువ్వు దొరకలేదు. పదిహేను రోజులు అన్నం సయించలేదు...''

''ఇంతకూ బాధెందుకు వయా?'' అడ్డుకున్నాడు లింగం.

''ఆరోజు వ్వూ నేనూ ప్రియదర్శిని హోటల్లో ఒం శూరు స్వామీజీని కలిసేందుకు వెళ్లాం కదా! ో స్వామీజీ ఏం మాట్లాడాడో తెలీదు. కాని, ాకు సంబంధించిన ప్రతి చిన్న విషయాన్ని ఖచ్చితంగా చెప్పాడు. ఎప్పుడో జరిగిన సంఘ నలు మొదలు, నిన్న మొన్నటి సంగతుల దాకా. నాకు అతనిపై పూర్తి నమ్మకం ఏర్పడింది... తర్వాత ఓ భయంకరమైన విషయం చెప్ప ... కాని, 40వ రోజు దాటితే గండం గడుస్తు దని... శాపవిమోచనంలా ఓ మాట చెప్పా ... లింగం! పుట్టిన ప్రతి ఒక్కడూ చస్తా ు గదరా!'' రావు కళ్లనుండి నీరు... మాట్లా టం ఆపలేదు. మందు ప్రభావమో, చావు తాపో, ఓ రకమైన మైకంలో అలా కొనసాగించాడు

''ఎలాగూ చా తప్పనప్పుడు ఈ వెర్రి మొర్రి ప్రయాసలన్నీ నవసరమనిపించింది... బ్రతికిన నాలుగు రో లూ లైఫ్‌ని ఎంజాయ్ చెయ్యడమే మేలనిపిం ది.

ఆఫీసుకి సెల పెట్టాను...

సుభద్రనీ... ల్లల్నీ తీసుకుని యాదగిరి గుట్టకు ఒకరో ... ఫిల్మ్‌సిటీకి... ఓషియన్ పార్క్... ఇలా క్కడెక్కడో తిరిగాను. విచిత్రంగా- ఇంతకు ుందు నాకు కనిపించని అద్భుతమైన సౌందర్య ఇప్పుడు చూడగలిగాను.

4 రోజుల ు డీ పిచ్చెక్కినట్టుంది... ఎవ్వరితో మాట్లా సీ, ఎవ్వరినీ చూడాలనీ లేదు... అంద ఇలా... ఒరే లింగం! నేను పోతే...'' లింగ చేతులు పట్టుకుని, కడుపులో తల పెట్టి, పసి డిలా ఏడ్చాడు.

లింగం రావు గట్టిగా కౌగలించుకున్నాడు.

''ఒరేయ్! నీవు ావవురా! నిండా నూరేండ్లు బతుకుతవ్! నే గ్యారంటీ ఇస్తున్న గద!'' భరోసా ఇస్తున్న వీపు నిమిరాడు.

ఆలింగనం అపనమ్మకంగా చూశాడు రావు.

''ఏం రా? నవ కం లేదా? నీవు నన్ను మాఫ్ జెయ్యాలెరా... నిన్ను గిట్ల పరేషాన్ జేసింది నేనే...''

ఇంతలో జావేద్ వచ్చాడక్కడికి. లింగం గమనించినా, రావు దృష్టి మాత్రం లింగంమీదే వుంది.

''ఏ మందులూ, ఎక్సర్‌సైజులూ నీ బాధ తీర్చలేకపోతున్నయ్ గదా... ఎట్ల జేతం? అంటాని దమాక్ లడాయించిన. చిన్నప్పటిది ఓ కథ గుర్తుకొచ్చింది. ఓ మారాజు గిట్లనే లావు పెరిగిపోతుంటే ఓ వైద్యుడు 40 రోజుల్లల్ల నువు సచ్చిపోతవంటాని ఒక చిట్కా ఇసిరిండంట. ఇంకేం, ఆ మారాజు గదే పరేషాన్‌ల సగానికి సగమైపొయ్యిండంట...''

మనసు నలుముకున్న మబ్బులేవో వీడిపోతున్న ఫీలింగ్- రావులో.

''గదే చిట్కా నీమీద ప్రయోగం జెయ్యనీకె... నీమీద గా స్వామీజీని ప్రయోగం జేసింది నేనే!'' లింగం చెప్పడం ఆపాడు.

ఆనందం, అపనమ్మకం, అయోమయం కలగలిసిన చూపుల్తో- రావు.

''మా ఆఫీసులో కొత్తగా జేరిన జావేద్ స్టేజీ ఆర్టిస్టు. హోటెల్లో రూం బుక్ చేసి, అతనికి వేషం గట్టించి...'' రావులో మారుతున్న రంగుల్ని గమనిస్తున్నాడు లింగం.

''అబద్ధం...!'' అరిచాడు రావు.


''సత్యం నాయనా! అబద్ధం చెప్పాల్సిన అవసరం మాకు లేదు! మా వాక్కుకి తిరుగులేదు. మాతా ఉపాసకులం...!'' ఎదురుగా జావేద్.

''కరెక్ట్! అదే గొంతు! అవే మాటలు!!'' సంతోషం, సంభ్రమంలో రావు ఉక్కిరిబిక్కిరయ్యాడు.

''ఒరే...దుర్మార్గుడా! నన్నే చంపాలని జూస్తావురా!'' అరుస్తూ లింగంపైకి లేచాడు రావు.

''శరణు శరణు మహారాజా!'' డ్రమెటిక్‌గా అతనిముందు మోకరిల్లాడు లింగం.

అప్పటికే అక్కడికి చేరిన సుభద్రా, పిల్లలూ ఆ దృశ్యం చూసి గొల్లున నవ్వారు.




.అందరి కళ్ళలో ఆనందబాష్పాలు చిందులేశాయి.

'అయ్యో! నా చిట్కా ఇలా బెడిసికొట్టిందే! అయినా పర్లేదులే- మావాడి ప్రాణం గట్టిది. దానికే ధోకా రాలేదు' అనుకుంటూ మురిసిపోయాడు లింగం.

మునుపటికంటే సైజు పెరిగిన పొట్టను చూసి ఒకింత బాధనిపించినా నిజమైన ఆనందాన్నీ, బాధనూ అనుభూతించగలిగాడు రావు.

❀